ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం

దండేపల్లి జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్, ఇంటర్‌లో హెచ్‌ఈసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని దండేపల్లి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నరేందుల శ్రీనివాస్, సహాయ కో-ఆర్డినేటర్ సంగర్స్ రాజే శ్వర్‌రావులు ఆదివారం ఓప్రకటనలో తెలిపారు. దండేపల్లి ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఓపెన్ స్కూల్ సెంటర్‌లో జూలై11లోగా 2025-26గా విద్యాసంవత్సరానికి గాను టెన్త్‌లో చేరేందుకు 14ఏళ్లు నిండిన అభ్యాసకులు ఏదేనా పాత టీసీ, కులం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, 2ఫొటోలు, ఇంటర్‌లో చేరేందుకు ఎస్ఎస్‌సీ మెమో, కులం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, 2ఫొటోలతో మీసేవ లేదా ఆన్‌లైన్ కేంద్రాల్లో ప్రవేశ రుసుము చెల్లించి, 2జతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను పాఠశాలలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకోసం 830976 9067, 9866110308లో సంప్రదించాలన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

నస్పూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణంలోని సంఘమల్లయ్యపల్లిలో మంచిర్యాల పట్టణంలోని వసుధ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 200మందికి షుగర్, బీపీ, ఈసీజీ, తదితర పరీక్షలను నిర్వహించారు. పరీక్షల అనంతరం మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వసుధ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మామిడినర్సింహా, వైద్యులు వేణుగోపాల్ రావు, వినోద్ కుమార్, డీఎంవో మామిడి సన్ని, కాలనీవాసులు ఇందూరి రమేశ్, రాకేశ్, పొనవేణి సదానందం, తిరుపతి పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

లక్సెట్టిపేట, జూన్ 29(ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర శంకరయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకునే స్థోమత లేకపోవడంతో స్థానిక నాయకుల ద్వారా తన వైద్యంకోసం చేయూతనివ్వాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావును కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం తన నివాసంలో బాధితుని పూర్తి వైద్యంకోసం ఎల్‌వోసిని మంజూరు చేసి గ్రామానికి చెందిన నాయకుల సమక్షంలో బాధితుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ముత్తె సుధాకర్, కందుల మోహన్ ఉన్నారు.

భూముల లెక్క తేలేదెప్పుడు..?

- సర్వేలతోనే సరిపెట్టిన అధికారులు
- కబ్జా విషయం తేల్చడంలో నిర్లక్ష్యం
- వివాదాస్పద స్థలంలో యథేచ్ఛగా వెలుస్తున్న భవనాలు
- కోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయడంలోనూ నిర్లక్ష్యం

మంచిర్యాల, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని అత్యంత ఖరీదైన స్థలం కబ్జా విషయమై అధికారులు నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారు. కబ్జాకు గురైందని ప్రచారంలో ఉన్న ప్రభుత్వ స్థలం అసలు కబ్జాకు గురైందో...లేదో తేల్చడానికి తటపటాయి స్తున్నారు. ఏళ్ల తరబడి సర్వేల పేరుతో కాలయాపన చేస్తుండటంతో అధికారుల తీరుపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇదే విషయమై స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన సదరు స్థలంలో సర్వే జరపాలని హైద్రాబాద్‌లోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ కార్యాలయానికి లేఖ రాశారు. దీంతో హైద్రాబాద్ బృందం సంవత్సరం క్రితం మూడు నెలల వ్యవధిలో రెండు సార్లు సర్వే జరిపారు. సర్వే రిపోర్ట్‌ను వారం రోజుల్లో కలెక్టర్‌కు అందజేస్తామని అధికారులు తెలిపినా ఏడాది గడిచినా పరిష్కారం లభించడం లేదు.

అధికారుల నాన్చుడు ధోరణి...!

హైద్రాబాద్‌లోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్నలక్ష్మి నేతృత్వంలో అధికారులు గతేడాది జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వెనకాల ఉన్న సర్వే నెంబర్లు మంచిర్యాల శివారులోని 422, గర్మిళ్ల శివారులోని 92,93 గల 13.38 ఎకరాల పై చిలుకు ప్రభుత్వ భూమిలో సర్వే జరిపారు. కొంతకాలంగా ఈ స్థలం విషయమై తీవ్ర వివాదం నెలకొంది. అది ప్రభుత్వ భూమి కాగా, కొందరు అక్రమంగా కబ్జా చేశారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై ఫిర్యాదులు అందుకున్న రెవెన్యూ, స్థానిక ల్యాండ్ సర్వే అధికారులు పలుమార్లు సర్వేలు జరిపినా అది పట్టా భూమో, ప్రభుత్వ స్థలమో నిర్ధారించకపోవడంతో వివాదం రోజు రోజుకూ ముదురుతోంది.



జిల్లా కేంద్రంలో సర్వే చేస్తున్న సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్, ఇతర అధికారులు

కలెక్టర్‌కు ఫిర్యాదుతో..

మంచిర్యాల శివారు సర్వే నెంబరు 422లో ప్రభుత్వ భూములు పెద్ద మొత్తంలో కబ్జాలకు గురవుతున్నాయని, వాటిని కాపాడాలని పట్టణానికి చెందిన తులా మధుసూధన్‌రావు అనే వ్యక్తి పలుమార్లు కలెక్టర్ కు ఫిర్యాదులు చేశారు. మంచిర్యాల ఆర్డీవో ఇచ్చిన నివేదిక ఆధారంగా మున్సిపల్ అధికారులు నిర్మాణ అనుమతులు ఇచ్చారని, ఆర్డీవో నివేదికలో దొర్లిన సాంకేతికలోపాలను గమనించనించకుండానే అనుమతులు మంజూరు చేశారని, కలెక్టర్ స్పందించి కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దీంతో అప్పటి కలెక్టర్ బదావత్ సంతోష్ నాయక్ హైద్రాబాద్‌లోని ల్యాండ్ సర్వే అధికారులకు లేఖ రాశారు. ఇదే విషయమై 'జిల్లా కేంద్రంలో భూకబ్జా' శీర్షికన 2023 జూలై 18న 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీంతో మార్చి 28న హైద్రాబాద్‌కు చెందిన అధికారుల బృందం స్థానిక రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ డిపో వరకు సర్వే నిర్వహించారు. భూమి సర్వే జరిపిన జాయింట్ డైరెక్టర్ ప్రసన్నలక్ష్మి రెండు రోజుల్లో పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్‌కు..

(తరువాయి 7లో)

బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : బీసీల 42శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ బీసీ మేధావుల ఫోరం చైర్మన్ చిరంజీవులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీసీ చైతన్యసదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం 9వషెడ్యూలు రక్షణ లేకపోతే బీసీ రిజర్వేషన్ బిల్లు నిలబడదని తెలి పారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని పిలుపునిచ్చారు. అలాగే జాతీ య స్థాయిలో కుల గణనను కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా పూర్తిచేయాలని కోరారు. జాతీయ స్థాయికుల గణన ఫలితాలు వెలుగులోకి 50శాతం రిజర్వేషన్ సీలింగ్‌ను రద్దు చేయించడానికి బీసీ బిడ్డలు ఉద్యమించాలన్నారు. బీసీ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టే పోరాటాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ బీడి నిర్వహకులు పిడికిలి రాజు, బీసీ ఇంట లెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ వీరస్వామి, వేణుకుమార్‌లు మాట్లా డుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీసీ ఉద్య మాన్ని సమరశీలంగా కొసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంటేశ్వర్‌గౌడ్, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యదర్శి వేముల అశోక్, నాయకులు పాల్గొన్నారు.



బీసీ చైతన్య సదస్సులో పాల్గొన్న తెలంగాణ బీసీ సంఘాల నాయకులు

హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో మంజూరు చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూన్29 (ఆంధ్రజ్యోతి) : నాలుగో తరగతి ఉద్యో గులకు హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో అమలు చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమిత్ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాలలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లకో సారి ప్రమోషన్‌లు వచ్చేలా ప్రభుత్వం జీవోతీ సుకురావాలని, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. అలాగే మండలస్థాయి అధికారులు కొందరు ఉద్యోగులపై అనుచిత పదాలు ఉపయోగిస్తున్నారని, ఇలా ఎవరైనా అధికారులు ప్రవర్తిస్తే సంఘం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో గౌర వాధ్యక్షుడు తిరుపతి, ప్రెసిడెంట్ శ్రీలత, కోశాధికారి సుజాత, సునీత, శేఖర్, ముంతాజ్ ఆలీఖాన్, శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, శోభ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



లబ్ధిదారులకు అనుమతి పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

నస్పూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. నస్పూర్ పట్టణంలోని (పాత వార్డులు) 18వ వార్డులో 24, 21 వార్డులో 39 ఇళ్లకు ఆదివారం భూమి పూజ నిర్వహించి అనుమతి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ కూడ ఇల్లు మంజూరు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే పథకాన్ని చేపట్టిందన్నారు. పేద ప్రజల సొంతింటి కళను నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ శివాజీ, డిప్యూటీ తహసీల్దార్ హరిత, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్(ఆర్ఐ) చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కోడూరి లహరి- విజయ్ పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

- లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం



దండేపల్లి మండల లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు

దండేపల్లి జూన్ 29 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవలో లయన్స్ క్లబ్ సభ్యులు భాగస్వాములు కావాలని క్లబ్ జిల్లా వైస్ డిస్టిక్ గవర్నర్ మోర బద్రేశం అన్నారు. మ్యాదరిపేటలో ఆదివారం జరిగిన దండేపల్లి 5వ లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పేదలకు వైద్య శిబిరాలు, చదువుల కోసం సాయం తదితర సేవలను అందించడంలో లయన్స్ క్లబ్ ముందుండాలన్నారు. నాలుగేళ్లుగా క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం మండల కార్యవర్గ కమిటీని ఆయన ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గ కమిటీని ఆయన ప్రకటించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా కొండు జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రాంచందర్, కోశాధికారిగా కళ్లెం రాజన్న, ఉపాధ్యక్షులుగా బొలిశెట్టి రాజన్న, కొండు రామన్నతో పాటు పలువురిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో జోనల్ చైర్ పర్సన్స్‌లు అంజిత్‌రావు, సతీష్, జిల్లా పర్మినెంట్ ప్రాజెక్టు చైర్ పర్సన్ మాదంశెట్టి మల్లిఖార్జున్, మాజీ అధ్యక్షులు అన్నం సత్యనారాయణ,. జాబు సుగుణాకర్, కమిటీ సభ్యులు నరేందర్, లక్ష్మన్, కిషన్, సత్తయ్య, శేఖర్, గంగారామ్, లచ్చయ్య, శ్రీనివాస్, సునిల్, ప్రభాకర్, రమేష్, రామరాజు శ్రావణ్, శ్రీనివాస్, రవీందర్, సత్యం పాల్గొన్నారు.

పాఠశాలలకు అందని రాగిజావ

- రాగిపొడర్ పంపిణీపై నెలకొన్న సందిగ్ధం

కోటపల్లి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు వారాలు దాటుతున్నా ఇంత వరకు పాఠశాలలకు రాగిజావ అందలేదు. గత సంవత్సరం విద్యార్థులకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావను ప్రవేశపెట్టారు. గత ఏడాది సంవత్సరం దీన్ని తీసుకువచ్చి విద్యాసంవత్సరం పూర్తి వరకు అందించారు. ఈ సంవత్సరం దీన్ని కొనసాగిస్తారా లేదా అన్న విషయంపై క్షేత్రస్థాయిలో ఎలాంటి సమాచారం లేక సందిగ్ధం నెలకొంది.

గతంలో అమలు ఇలా...

పోషకాహారం అందించేందుకు రాగిజావను ప్రతి విద్యార్థికి ఇవ్వాలని నిర్ణయించి 1 నుంచి 10వ తరగతి విద్యార్థులందరికీ అందజేశారు. వారానికి మూడు రోజుల చొప్పున మొత్తం 110 రోజులు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి కార్యక్రమం చేపట్టారు. రాగి పౌడర్ ప్యాకెట్లను ఏజెన్సీ ద్వారా పాఠశాలలకు అందించారు. మధ్యాహ్నం భోజనం వండే ఏజెన్సీల ద్వారా పౌడర్‌తో రాగిజావను తయారు చేయించి విద్యార్థులకు ఉదయం బ్రేక్ సమయంలో అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులే ఎక్కువగా ఉండడం వల్ల వారికి ఎంతోగానే ఇది ఉపయోగపడు తుందని, ఈ విద్యా సంవత్సరం కూడా ఈ పథకాన్ని కొనసాగించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కేంద్రం

దండెపల్లి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం సాగు రంగం అభివృద్ధికి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకులు వెర్రబెల్లి రఘు నాథ్ అన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తాళ్లపేటలో ఆదివారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఏడాదికి రూ. 6 వేలు, డీఏపీపై సబ్సిడీ అంద జేస్తూ సాగు రంగానికి చేయూతనిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందెల రవిగౌడ్, మోటపలుకుల గురువయ్య, గోపతి రాజయ్య, సిపిరిశెట్టి శ్రీనివాస్, ఎర్రం విజేందర్, దొమ్మటి వెంకటేశ్, బత్తుల శేఖర్, బొల్లం రవీందర్, ఏడుల రమేష్ పాల్గొన్నారు.



కేంద్ర సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న రఘునాథ్

రేషన్‌షాపుల్లో నిత్యావసర వస్తువులు

- తొమ్మిది సరుకులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు





బెల్లంపల్లి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాల్లో ప్రభుత్వం కొన్ని రోజులుగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తోంది. త్వరలో ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యంతో నిత్యావసర సరుకుల కిట్‌ను అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు అమ్మహస్తం పేరుతో 9రకాల నిత్యావసర సరుకులు అందించారు. దీంతో ప్రజలకు ధరల భారం నుంచి కొంత ఊరట కనిపించేది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిత్యావసర సరుకుల పంపిణీని రద్దుచేసి కేవలం బియ్యాన్ని మాత్రమే లబ్ధిదారులకు అందించింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యావసర సరుకులు అందించాలనే యోచనతో కసరత్తు చేస్తోంది.

సన్నబియ్యంతో పాటు సరుకుల ప్యాకేజీ..

జిల్లాలో 2లక్ష19వేల162 మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. వీరికి రేషన్‌సరుకులు పంపిణీ చేసేందుకు జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో, పట్టణాల్లో 422చౌకధరల దుకా ణాలు అందుబాటులో ఉన్నాయి. ఈ దుకాణాల ద్వారా ప్రతీనెల లబ్ధిదారులకు రేషన్ బియ్యా న్ని అందిస్తున్నారు. రేషన్‌షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఇటీవల పౌరసరఫరాశాఖ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిత్యావసర సరుకుల పంపిణీ విషయంపై సంబంధిత అధికారులతో సమీక్షా చేపట్టారు. దీంతో బియ్యంతో పాటు చక్కెర, వంటనూనె, ఉప్పు, పప్పులు, చింతపండు, తదితర వాటిని రేషన్ షాపుల్లో అందించనున్నారు. ఇటీవల రేషన్‌దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులు రేషన్‌దుకాణాల వద్ద రద్దీగా ఉంటున్నారు. సన్నబియ్యంతో పాటు నిత్యావసర సరుకులను కూడా ప్రభుత్వం పంపిణీచేస్తే ఎంతోమంది నిరుపేద కుటుంబా లకు ప్రతీనెల ఆర్థికబారం తగ్గనుంది. నిత్యా వసర సరుకులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో చౌకధరల దుకాణాల ద్వారా లబ్ధి దారులకు 9రకాల నిత్యావసర వస్తువులు అందిస్తే ఎంతోమంది పేదల ప్రజలకు లబ్ధిచేరే అవకాశాలు ఉన్నాయి.

సర్కార్ బడికి విద్యార్థుల క్యూ..

- సత్ఫలితాలిచ్చిన బడిబాట
- ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు నోటు బుక్స్ అందజేత
- యూనిఫాం మధ్యాహ్న భోజనం

హాజీపూర్, జూన్29 (ఆంధ్రజ్యోతి): సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, రవాణ భత్యంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. గత ఏడాదికి ఈ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువుకోవడానికి మక్కువ చూపుతున్నారు. హాజీపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతో పాటు సంస్కారం, ఫిజికల్ ఎడ్యూకేషన్ అందిస్తున్నారు ఉపాధ్యాయులు. ప్రైవేటు పాఠశాలలకు పోటీగా వేసవి సెలవుల్లో కూడ బడి బాట కార్యక్రమంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు అడ్మిషన్లకోసం గడపగడపకూ తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించేందుకు టార్గెట్‌గా పెట్టుకొని విద్యార్థుల సంఖ్య పెంచారు.

ప్రభుత్వ పాఠశాలలవైపే మొగ్గు...

ఈ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ బడుల్లో యుకేజీ విద్యకుకూడ ప్రవేశపెట్టింది. దీంతో పాటు బుక్కు నోటుబుక్కు పంపిణీకి శ్రీకారం చుట్టింది. గతంలో పాఠ్యపుస్తకాలు మాత్రమే ఉచితంగా పంపిణీ చేసేది. కానీ ఈ విద్యా సంవత్సరం నుంచి నోటు బుక్కు కూడ ఉచితంగా అంది స్తోంది. ఎన్‌జీవో సంస్థలు కూడ బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఉచితంగా అందిస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లి దండ్రులు ప్రైవేటు పాఠశాలల ఫీజుల భారం మోయలేక ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తున్నారు.

గతంలో మాదిరి ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం ఉంటుంది. దూర ప్రాంత విద్యార్థులకు నెలకు రూ.600 రవాణా భత్యం కూడ చెల్లిస్తుంది. గతంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరం మండల పరిధిలో ఉన్న 41ప్రభుత్వ పాఠశాలలో 2600మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. గత ఏడాది రెండువేల లోపే విద్యార్థుల సంఖ్య ఉండేది.



మధ్యాహ్న భోజన మంత్రం చదువుతున్న విద్యార్థులు

చదువుతో పాటు సంస్కారం...

మండలంలోని నంనూర్ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో 97మంది విద్యార్థులు ఉన్నారు. ఐదుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఇక్కడ చదువుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల వారు విద్యార్థులు వస్తున్నారు.

మధ్యాహ్న భోజన సమయంలో భోజన మంత్రాలతో పాటు విద్యార్థులకు క్రీడలు, మానసిక ధృఢత్వంపై ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలల ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో విద్యార్థులను తమ కార్లలో ఎక్కించుకుని పాఠశాలలో దింపుతున్నారు. సర్కారు బడిలో చేర్పించాలంటూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేసి విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచారు.

సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య..

సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠ్య పుస్తకాలతో పాటు నోటు బుక్కు కూడ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం నేర్పుతూ భవిష్యత్‌లో వారు నిలదొక్కుకునేలా మోటివేషన్ క్లాస్‌లు కూడ నేర్పిస్తున్నాం. ఈ ఏడాది మండలంలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం.

- ఎంఈవో తిరుపతి రెడ్డి

ఏఐటీయూసీ పదవికి రాజీనామా

శ్రీరాంపూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పదవికి, సీపీఐ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు గొల్లపల్లి రాంచందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా జీఎం కమిటీ సభ్యుడిగా ఉన్న తాను వ్యక్తిగత కారణాల వల్ల అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేయలేకపోతున్నానని పేర్కొన్నారు. సింగరేణిలో ఉద్యోగ బాధ్యతలకు సమర్థవంతంగా నిర్వహిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇ

బీసీ ఎంప్లాయీస్ ఎస్ఆర్‌పీ 3 పిట్ కమిటీ

శ్రీరాంపూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ బీసీ ఎంప్లాయీస్ అసోసి యేషన్ ఎస్ఆర్‌పీ 3, 3ఏ గని పిట్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. బ్రాంచ్ కార్యద ర్శులు బరపటి మారుతి, బద్రి బుచ్చయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. చీఫ్ అడ్వైజర్‌గా మధుసూ దన్, అడ్వైజర్‌గా రమేష్, పిట్ కార్యదర్శిగా కారుకూరి మనోజ్, సంయుక్త కార్యద ర్శులుగా వీరమల్లు, మల్లేష్, రవి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా సతీష్, అనిరుధ్, కోశాధికారిగా సాయి ప్రకాష్, రిలే ఇన్‌చార్జిలు, షిఫ్ట్ ఇన్‌చార్జిలు, ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు.

భక్తిశ్రద్ధలతో సుందరకాండ పారాయణం



పారాయణంలో పాల్గొన్న మహిళలు

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ హనుమాన్ ఆలయంలో లోక కళ్యాణార్థం మహిళలు మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సుందరకాండ పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా పారాయణం, రామరక్ష స్తోత్రం, మంగళ హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. కార్యక్రమంలో రోహిణి, అరుందతి, పద్మ, ఉమ, ఉష, సుధారాణి, మంజుల, ప్రియాంక, సుమిత్ర లావణ్య, దీప, మంగమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

కవితల సారు..

కథల మాస్టారు..




2021లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ధర్మపురి వెంకటేశ్వరు (ఫైల్)

- బోధనలో విలక్షణం.. ప్రజ్ఞలో బహుముఖం
- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ధర్మపురి వెంకటేశ్వర్లు

ఆసిఫాబాద్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఆయన ఓ సాధారణ ప్రభుత్వఉపాధ్యాయుడే కాదు విలక్షణ బోధకుడు, విశిష్ట ప్రేరకుడు, సాహిత్యం, కళలు, సేవ, దార్శికత దార్శనికత, సభావ్యాఖ్యానం ఆయన సొంతం. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్లోపాధ్యాయుడు ధర్మపురి వెంకటశ్వర్లు అక్షర ఆదర్శానికి జ్యోతి రూపమిది.

● విద్యార్థులను తీర్చిదిద్దేందుకు..

విద్యార్థులను ఆంగ్ల భాషలో తీర్చిదిద్దేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నారు ధర్మపురి వెంకటేశ్వర్లు. ఇందుకోసం తన పనిచేస్తున్న జన్కాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయంగా డిజిటల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్‌నే ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న కేయాన్ ప్రాజెక్టర్, తన సమకూర్చుకున్న కంప్యూటర్, సాంకేతిక పరికరాలతో విద్యార్థులు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు స్వీయానుభవాలతో నేర్చుకోనేలా ప్రేరేపిస్తున్నారు. ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లీష్‌ను సాధన చేయిస్తున్నారు. ఇదే ల్యాబ్‌లో 350కిపైగా ఇంగ్లీష్ నీతి ప్రేరణకథల పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. తనమార్గ దర్శనంలో విద్యార్థులచేత ఇతర భాషాల్లో ఉన్న కథలును ఆంగ్లంలో రాయించి ప్రత్యేకంగా 'యంగ్ మైండ్స్ టైమ్ లెస్' శీర్షికతో పుస్తకాన్ని ముద్రించడాన్ని కలెక్టర్‌సైతం అభినందించారు. రూమ్ టురీడ్ సంస్థ వారు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకోసం రూపొందించిన క్లౌడ్ స్టోరేజ్ ఇంగ్లీష్ స్టోరీలను ఈ పాఠశాలలోని ఇంట రాక్టీవ్ ఫ్లాట్ ప్యాల్(ఐఎఫ్‌పీ)స్క్రీన్‌పై రాష్ట్రంలోనే తొలిసారి ఉపయోగించి వెంకటేశ్వర్లు ప్రశంసలందుకున్నారు.



విద్యార్థులు రాసిన యంగ్ మైండ్స్ టైమ్ లెస్ టేల్స్ పుస్తకం

● ఆన్‌లైన్ వేదికగా..

కొవిడ్ కష్టకాలంలో బడి చదువులకు దూరమైన విద్యార్థులకు ఆన్‌లైన్ జూమ్ వేదిక ద్వారా విషయ బోధనలతో పాటు ప్రేరణ తరగతులను ప్రారంభించారు. యంగ్‌మైండ్స్, మాస్టర్‌మైండ్స్ పేరున ఈ క్లాస్‌లను ఇప్పటికీ కొనసాగించడం విశేషం. జిల్లాలోని మారుమూల ప్రాంతాల విద్యార్థులకు జిల్లా సైన్స్ అధికారి మధుకర్ సమన్వయంతో మాస్టమైండ్స్ పేరున గూగుల్‌మీట్ ద్వారా 2020-21నుంచి పదోతరగతి విద్యార్థులకు ఆన్‌లైన్‌క్లాసులను నిర్వహిస్తున్నారు. జిల్లా మాస్టర్‌మైండ్స్ ఫలితాన్ని తెలుపుతూ వెంకటేశ్వర్లు ఆంగ్లంలో రాసిన విజయగాథను రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణాసంస్థ, జాతీయ స్కూల్ లీడర్ షిప్ అకాడమీవారు 2023-24 జర్నల్‌లో ప్రచురించడం హర్షించదగిన విషయం.

● బడి బాగుకు బాధ్యతగా..

తను ఏ పాఠశాలలో పని చేసినా ఆ పాఠశాలలో కనీసవసతుల కల్పనకు సమాజం, ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో చేస్తున్న కృషి కొనియాడదగినది. ఎంపీయూపీఎస్ బజార్‌వాడలో పోషకుల సహకారంతో నాలుగు తరగతులకు సరిపడే రేకులషెడ్లు నిర్మాణం, బూర్గుడ జడ్పీ పాఠశాల భవన నిర్మాణం, ఆట స్థలం కోసం గ్రామస్థులు, ప్రజాప్రతినిధుల సహకారంతో విలువైన ఎకరం స్థల సేకరణ, జన్కాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకోసం ప్రజాప్రతినిధుల సహకారంతో అత్యంత విలువైన సుమారు ఎకరం ఆట స్థలం సమీకరణ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు కృషికి తార్కానాలు. ఈయన సేవను గుర్తించిన రాష్ట్రప్రభుత్వం 2011 సంవత్సరానికిగాను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందజేసింది.

● రచయిత, సాహితీ ప్రముఖుడు..

ఆంగ్ల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలుగు భాషలోనూ ప్రావీణ్యులు, ఆసిఫాబాద్ కవుల సంఘం గౌరవ సలహాదారులుగా హైదరాబాద్ దర్పణం సాహితీ వేదిక సమీక్షకుడిగా కొనసాగుతున్నారు. పలు పుస్తకాల్లో వీరి రచనలు ప్రచురణకు నోచుకున్నాయి. పత్రికల్లో విజయగాథలు రాస్తున్నారు. మూడు శతకాలు, ఓ కవితా సంపుటి రాశారు. ఇటవలే రవీంద్ర భారతిలో ఆవిష్కరించిన ఈయన వసుధా శతకం పుస్తకం సాహితీ ప్రముఖులు అవధానుల మెప్పు పొందింది. హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో స్థానం పదిల పరుచుకుంది. పద్యకవిగా ప్రపంచ తెలుగు మహాసభ ల్లోనూ ఉత్తమ సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు. వెంకటేశ్వర్లు కళాకారుడు, వ్యాఖ్యాతగాను జిల్లా ప్రజలకు సుపరిచితుడు. నవ జ్యోతి సాంస్కృతిక సంస్థకు దశాబ్దాల కాలంగా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

కుమరం భీం ఆశయ సాధనకు కృషి చేయాలి



కుమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

కౌటాల, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలు అన్నారు. కౌటాల మండలంలోని జనగాం గ్రామంలో కుమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం పోరాడిన భీం ఎందరికో ఆదర్శప్రాయుడని చెప్పారు. అలాంటి మహానుభావులను స్మరించుకోవడం ఎంతో అవసర మన్నారు. కుమరం భీం విగ్రహాలను మారుమూల ప్రాంతాల్లో కూడా ఆవిష్కరిస్తుండడం సంతోషకర మన్నారు. కుమరం భీంను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఆదివాసీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ కుమరం భీం ఆశయాలను పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణారావు, గణపతి, మాంతయ్య పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో కట్టమైసమ్మ బోనాలు

కాగజ్‌నగర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ సర్‌సిల్క్‌లోని శ్రీ కట్టమైసమ్మ తల్లి బోనాల పండుగను భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ సత్తులు నృత్యాలు, డప్పు వాయిద్యాల మధ్య అట్టహాసంగా జరిగింది. స్థానిక ఎల్‌బీఎస్ మార్కెట్ నుంచి మహిళలు బోనాలను ఎత్తుకొని చిన్నమార్కెట్, సర్‌సిల్క్ రాంమందిర్ బస్టాండు మీదుగా కట్టమైసమ్మ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లికి బోనాలను పోశారు. దేవుడమ్మ స్వరూప ఆధ్వర్యంలో వివిధ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంగల నాగులు, కార్యదర్శి ఇప్పలపెల్లి శంకర్ లింగం, ట్రెజరర్ గన్నవరం శ్రీధర్‌చారి, కార్యవర్గ సభ్యులు తొటం రాంప్రసాద్, మామిడాల రామకృష్ణ, గోపాలకృష్ణ, నార రాజు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో తరలిస్తున్న మహిళలు

ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ కార్యవర్గం

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గాన్ని ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సదాశివ్, కోశాధికారిగా చరణ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సురేష్, రాజు, శ్రీకాంత్, అవినాష్, మొయినుద్దీన్, ఖలీల్, రాజు, వెంకటేష్, మినేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోరింటాకు సంబరాలు



గోరింటాకు సంబరాల్లో పాల్గొన్నమహిళలు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో ఆదివారం గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. 150 మందికి పైగా మహిళలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఉత్సాహంగా పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు.

నేరాల నియంత్రణకు కార్డన్‌సెర్చ్

కెరమెరి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు కార్డన్‌సెర్చ్ చేపట్టినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. కెరమెరి, ఆసిఫాబాద్ ఎస్సైలతో కలిసి ఆదివారం గోయగాం గ్రామంలో కార్డన్‌సెర్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేని వాటిని గుర్తించి జరిమానా విధించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్, 100 డయల్, గంజాయి, బెట్టింగ్ యాప్ తదితరాలపై అవగాహన కల్పించారు. గంజాయి సాగు, వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ గంజాయి నివారణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై మధుకర్, సతీష్, గ్రామస్తులు శంకర్, బాపూజీ, శంకర్, ఆదిల్, సురేష్, సునీల్‌గౌడ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



గోయగాంలో మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రవిచంద్ర కాలనీలో ఆదివారం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో సోదాలు నిర్వహించి 50 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం, ప్రజలతో కలిసి పోవడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపడుతున్నామన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. అవగాహన కల్పించడానికే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వయక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెస్సేజ్‌లపై స్పందించవద్దని సూచించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం వీర్దండి గ్రామంలో ఆదివారం సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇళ్లను సోదాలు చేసి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం గ్రామస్థులకు సైబర్‌క్రైం, గంజాయి, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సైలు విజయ్, ప్రవీణ్, నరేష్, కమలాకర్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ పట్టణ కార్యవర్గం

ఆసిఫాబాద్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): పట్టణ లయన్స్ క్లబ్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శంకర్, కార్యదర్శిగా వేణుగోపాల్, కోశాధికారిగా శంకర్, ఉపాధ్యక్షులుగా వెంకరమణారెడ్డి, సహాయ కార్యదర్శులుగా సత్యనారాయణ, డైరెక్టర్‌గా వినాయక్‌రావు, అంజనేయులు, వెంకన్న, ఫయాజ్ అహ్మద్, ఉబేద్‌బీన్‌యాహియా, అన్సారీలను ఎన్నుకున్నారు.

కండక్టర్‌పై దాడికి కార్మికుల నిరసన



డిపో గేటు ఎదుట నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

ఆసిఫాబాద్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కండక్టర్‌పై దాడిని నిరసిస్తూ ఆదివారం డిపో గేటు ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్న మనోజ్ కాగజ్‌నగర్ నుంచి ఆసిఫాబాద్ వైపు వస్తుండగా ఆన్ డ్యూటీలో ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారని చెప్పారు. దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

మందమర్రిటౌన్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు బొగ్గు పరిశ్రమలతో పాటు కార్మికులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కార్మిక జేఏసీ నాయకులు శ్రీనివాస్, మణిరాం సింగ్, టి. శ్రీనివాస్‌లు తెలిపారు. ఆదివారం స్థానిక హెచ్ఎంఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం విచ్చల విడిగా కార్మిక చట్టాలను కాలరాసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చేందుకు చూస్తుందని మండిపడ్డారు. బొగ్గు పరిశ్రమలను ఆదానీ, అంబానీలకు కట్టబెట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యత్నిస్తోందన్నారు. 2013లో 70 వేల మంది కార్మికులు ఉంటే ప్రస్తుతం 39 వేలకు కార్మికుల సంఖ్య పడిపోయిందన్నారు. కొత్త గనులు రాకపోవడంతో ఉపాధి అవకా శాలు కనుమరుగు కానున్నాయి. కేంద్రం ప్రైవేటీకరణకు మొగ్గు చూపుతుందన్నారు. కేంద్రం విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. ఈవిధానాలను వెనక్కి తీసుకునే వరకు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం విధానాలకు నిరసనగా జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాల ని కోరారు. సమావేశంలో నాయకులు జాఫర్, సురేందర్, మనోహర్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్మిక జేఏసీ నాయకులు

వ్యాధుల ముప్పు

- వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు
- జాగ్రాత్తలు పాటించాలని వైద్యుల సూచన

కౌటాల, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉంది. తేమతో కూడిన వాతావరణం, నిలిచిన నీరు, సూర్యరశ్మి తక్కువగా ఉండడంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువ. ఈ వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్యాధికారుల సూచనలు, ప్రణాళికలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇప్పటికే వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. వ్యాధుల బారిన పడిన వారి రక్త నమునాలు సేకరిస్తున్నారు. అంతే కాకుండా మలేరియాను సమర్థవంతంగా అరికట్టేందుకు జూన్‌ను యాంటీ మలేరియా నెలగా అధికారులు ప్రకటించారు. ఈ నెలంతా జిల్లా వ్యాప్తంగా మలేరియా నివారణ, నియంత్రణ చర్యలను ముమ్మరం చేపడుతున్నట్లు వైద్యాధికారులు పేర్కొంటున్నారు. ముందుగానే అప్రమత్తమై ప్రజల్లో అవగాహన కల్పించడం, నివారణ చర్యలు చేపట్టడంతో మలేరియాను నివారించవచ్చని వైద్యాధికారులు చెబుతున్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళిక..

వర్షాకాలంలో వ్యాధి వ్యాప్తిని నివారణకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రణాళికలో భాగంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు, రక్త నమూనాల సేకరణ, ఔషధాలక పంపిణీ చేస్తున్నారు. దోమల వృద్ధిని నియంత్రించేందుకు ఫాగింగ్, నీటి నిల్వ ప్రాంతాల్లో ల్వారా నియంత్రణ రసాయ నాల వాడకం, దోమ తెరల పంపిణీ వంటి చర్యలు చేపడుతున్నారు. సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తునారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర బాధితులను గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగీ, మలేరియా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు, అవసరమైన మందుల నిలువ చేస్తున్నారు. ఆరోగ్య శాఖాధికారులతో కలిసి పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. నీటి నిలువలను తొలగింపు, కాల్వల శుభ్రత, చెత్త సేకరణపై దృష్టి సారిస్తున్నారు.

తీసుకోవల్సిన జాగ్రత్తలు..

- చేతులను సబ్బుతో కడుక్కోవాలి. ఇంటిని శుభ్రంగా పొడిగా ఉంచడం అవసరం.
- నీటిని కాచి, ఫిల్టర్ చేసి లేదా శుద్ధి చేసిన నీటిని తాగాలి.
- ఇంటి చుట్టు నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. దోమ తెరలు, దోమల నివారణ మందులు, పొడవాటి చేతులున్న దుస్తులు ధరించడం వల్ల రక్షణ పొందవచ్చు.
- రోగ నిరోధకశక్తిని పెంచే ఆహార పదార్థాలు పండ్లు, కూరగాయలను రోజు వారీ భోజ నంలో చేర్చుకోవాలి. తాజాగా శుభ్రమైన ఆహారం తీసుకోవడంతో ఇన్ఫెక్షన్‌ను నివారిం చవచ్చు.
- జ్వరం, గొంతు నొప్పి, చర్మ సమస్యలు లేదా ఇతర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యు డిని సంప్రదించి చికిత్స తీసుకోవాలి. సొంత వైద్యం సరికాదు.
- వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, బాలింతలు చల్లటి గాలిలో తిరగకూడదు. వానలో తడవకుండా చూసుకోవాలి.
- ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించుకునేందుకు ప్రయత్నించాలి.
- దోమలు ఇంట్లోకి రాకుండా చీకటి పడే సమయంలో తలుపులు, కిటికీలు వేసి ఉంచాలి. పగటి పూట డెంగీ దోమ నుంచి రక్షణ కోసం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేలా దుస్తులను ధరించాలి.
- జ్వరపీడితులు, వాంతులు, విరేచనలతో బాధ పడేవారు స్థానికంగా ఉన్న ఆశా వర్కరు, ఏఎన్ఎంలను సంప్రదించి తగిన వైద్య సహాయం పొందాలి.



ఆసిఫాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి

చోరీకి వచ్చి.. ప్రాణాలు పోగొట్టుకుని

భవనంపై నుంచి దూకి యువకుడి మృతి

మంచిర్యాల క్రైం, జూన్29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణంలోని ఇస్లాంపురలో ఆదివారం రాత్రి సుమారు 10గంటల ప్రాంతంలో ఓ ఇంట్లో చోరీ చేసేందుకు వచ్చిన వ్యక్తి దాబాపై నుంచి దూకి ప్రమాద వశాత్తు మృతి చెందాడు. మంచిర్యాల సీఐ ప్రమోద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా గాంధీర మండలం యాజారం గ్రామానికి చెందిన మాలోతు రమేశ్(37) మంచిర్యాలలోని ఇస్లాంపురలో ఆదివారం రాత్రి ఓ ఇంట్లో చోరీ చేసేందుకు వచ్చాడు. శబ్దం కావడంతో గమనించిన ఇంటి యజమాని గట్టిగా కేకలు వేయడంతో భయపడ్డ నిందితుడు దాబాపై నుంచి ఒక్క సారిగా కిందకు దూకే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో దాబాకు ఉన్న డిష్ తీగలు, కరెంటు తీగలు, మెడకు చుట్టుకుని బిగుసుకుపోవడంతో నిందితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన ఇంటి యజమాని పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుడి ఆధార్ కార్డు ఆధారంగా అతడిని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేయాలి



నూతనంగా ఎన్నికైన మహిళా సంఘం ఆఫీస్ బేరర్లు, అధికారులు

నెన్నెల, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : మహిళా సాధికారతే లక్ష్యంగా సంఘం ఆఫీస్ బేరర్లు పని చేయాలని ఏపీఎం విజయలక్ష్మి సూచించారు నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం-పదాధికారులకు నెన్నెలలో ఆదివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీ ఎం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెర్ప్ రూపొందించిన నూతన చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండి కొత్త సారథులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమావేశాలు నిర్వహిస్తూ ఆర్థిక వనరులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు నిధుల సేకరణ, ఖర్చులను పర్యవేక్షించాలని కోరారు. సంఘ సభ్యులు అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేలా చూసి, ప్రభుత్వ సంస్థల సమన్వయంతో పని చేయాలన్నారు. పదాధికారుల విధులు, నూతన చట్టం, సభ్యుల సంక్షేమం, నిధుల నిర్వహన తదితర అంశాలపై సీఆర్‌పీలు రజిత, రేణుకలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐబీసీసీ పంజాల ప్రకాష్‌గౌడ్, సీసీలు శ్రీనివాస్, గంగరాజు, శకుంతల, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కిషన్



కిషన్(ఫైల్)

కాసిపేట, జూన్29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కాసిపేట మండలం ముత్యంపల్లికి చెందిన చొప్పదండి కిషన్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండుకూరి రాజు ఏకగ్రీ వంగా ప్రకటించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీని ఆయన ఏకగ్రీవంగా ప్రకటించారు. చొప్పదండి కిషన్ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచి ఉద్యమంలో భాగస్వాములను చేశారు. ఆయన ఆటపాటలు రాష్ట్ర సాధనలో ఎంతోగానో స్ఫూర్తినింపాయి. కళారంగానికి చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసింది. ఈ మేరకు ఆదివారం సాయత్రం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు నియామకపత్రాన్ని అదజేశారు. ముత్యంపల్లికి చెందిన కిషన్ కళాకారులు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన నేపథ్యంలో స్థానికులు ఆయనను అభినందించి శాలువాలతో సత్కరించారు.

అలరించిన గోరంటాకు పండగ



చేతులకు గోరింటాకుతో మహిళలు

మంచిర్యాల, జూన్29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళల గోరింటాకు పండగ ఆద్యంతం అలరించింది. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మహిళలు గోరింటాకు పెట్టుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం సురబి గ్రాండ్ యజమాని సురభి రవికుమార్ నేతృతంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

దండేపల్లి జూన్ 29 (ఆంధ్రజ్యోతి): గుండె పోటుతో మృతి చెందిన అల్లీపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల రాజబాబు అనే కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. తక్షణ సహాయం రూ. 10వేల రూపాయల నగదును అందజేశారు. వీరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయాన్ని ఆర్‌జీపీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరికొండ నవీన్, నాయకులు చిట్ల రమణ, కొత్తపల్లి చిరంజీవి, మారాజు, సతీష్, నర్సయ్య, శ్రీనివాస్, రమేష్, చందు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మంచిర్యాలక్రైం, జూన్29 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 1983-84కు చెందిన విద్యార్థులు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. వారు నేర్పిన విద్యా బుద్దులతో ప్రతి ఒక్కరు ఉన్నత స్థితిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహారావు, మల్లయ్య, సరోజినిలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు మైసమ్మకు ప్రత్యేక పూజలు

దండెపల్లి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేదరిపేట ద్వారక రోడ్డులోని గుర్రాల బాట మైసమ్మ గుడి వద్ద మేదరిపేట ద్వారకా పాయింట్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్ మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆటో యూనియన్ అధ్యక్షులు బండారి రమేష్, ఉపాధ్యక్షులు పసర్థి రమేష్, మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్, బండారి రాజన్న, దేవరావ్, రామన్న పాల్గొన్నారు.

పునరావాసం.. కల్పించేనా..?



అటకెక్కిన గ్రామాల తరలింపు
తీర్మానం జరిగినా కదలిక ఏదీ
మొదటి విడత తరలింపు బెడిసి కొట్టిందా..

జన్నారం, జూన్29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కవ్వాల టైగర్‌జోన్ ఏర్పడ్డ తరువాత కవ్వాల అభయారణ్యంలో పూర్తి స్థాయిలో పులులు స్వేచ్ఛగా తిరిగేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా కవ్వాల్ అటవీ ప్రాంతాన్ని కోర్ ఏరియా, బఫర్ ఏరియాగా విభజించారు. ముఖ్యంగా కోర్ ఏరియా 892.23 చదరపు కిలోమీటర్లు కాగా బఫర్ ఏరియా 1,123.21 చదరపు కిలోమీటర్ల బఫర్ ఏరియాగా విభజించి కవ్వాల్ కారిడార్‌ను పూర్తి హంగులతో తీర్చిదిద్దారు. అప్పుడు కోర్ ఏరియా అటవీ ప్రాంతంలో ఉన్న ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కడెం మండలంలోని మైసంపేట, రాంపూర్, జన్నారం మండలంలోని మల్యాల, దొంగపల్లి, అల్లీనగర్ ఈ ఐదు గ్రామాలను పైలెట్ గ్రామాలుగా మొదటగా వీటిని మైదాన ప్రాంతంలోకి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.

మొట్టమొదటిసారిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మైసంపేట, రాంపూర్ గ్రామాలను తరలించాలని ప్రతిపాదన చేశారు. 2024 ఏప్రిల్ 24న వారిని పూర్తి స్థాయిలో ఒప్పించి అంతకు ముందే పలు టైగర్ ప్రాజెక్టులోని పునరావాస కేంద్రాల వరకు వీరిని తీసుకెళ్లి వారికి కల్పించే మౌలిక వసతులపై అవగాహన కల్పించారు. అనంతరం వీరిని అదే కడెం మండలంలోని 15 కిలోమీటర్ల దూరంలో గల మద్దిపడగ గ్రామాల సమీపంలో పునరావాసం కల్పించారు. కానీ వారికి సరైన వసతులు లేవని అనుకున్న ప్యాకేజీలు రాలేదని వారంతా రాంపూర్, మైసంపేట గ్రామాలకు వచ్చి మళ్లీ గుడిసెలు వేసుకొని జీవనోపాధి పొందుతున్నారు.



మైసంపేటలో గుడిసెలు వేసుకుంటున్న పునరావాస బాధితులు

డివిజన్‌లోని గ్రామాల తరలింపు జరిగేదెప్పుడు...

కవ్వాల్ టైగర్‌జోన్‌లోని జన్నారం అటవీప్రాంతంలో గల అల్లీనగర్, దొంగపల్లి మల్యాల తరలింపు ఎప్పుడు జరిగేదెప్పుడో తెలియడం లేదు. మొట్టమొదటగా నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట రాంపూర్ గ్రామాల తరలింపు జరిగినప్పటికీ ఇక్కడి గ్రామాల తరలింపుపై స్పష్టత ఇప్పటికీ రాలేదు. ఇటీవల ఈ మూడు గ్రామాల్లో గల మల్యాల గ్రామాన్ని తరలించాలని నిర్ణయించింది. అయితే మల్యాల గ్రామంలో 104 కుటుంబాలను ఇక్కడ అధికారులు గుర్తించారు. వీరికి మంచిర్యాల జిల్లా కేంద్ర సమీపంలో గల ముల్కాల్ల (ఎల్లంపల్లి పునరావాస కేంద్రంలో సమీపంలో) మల్యాల గ్రామస్థులకు పునరావాసం కల్పిస్తామని చూపించారు. ఈఐదు గ్రామాల్లోని కుటుంబాల తరలింపునకు ఒక కుటుంబంలో 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్క కుటుంబానికీ 15 లక్షలు లేదా ప్రభుత్వపరంగా నిర్మించే ఇల్లుతో పాటు మూడెకరాల భూమి ప్యాకేజీ ప్రకటించారు.

అందని ప్యాకేజీలు..ఉపాధి కరువు..

తరలించిన నిర్వాసితులకు ప్రభుత్వం చెప్పిన విధంగా ప్యాకేజీని పూర్తి స్థాయిలో అనుకున్న సమయానికల్ల అందించకపోవడంతో ఆదివాసీ నిర్వాసితుల్లో అసహనం మొదలైంది. 14 నెలలు గడిచిన అధికారులకు మొరపెట్టుకున్న లబ్ధి చేకూరలేదు. కూలి పని చేసుకునేందుకు వెళ్లలేక అధికారులు కేటాయించిన రాళ్ల రప్పలు ఉన్న భూముల్లో సాగు చేసుకోలేక జీవనం బరువై పుటెడు దుఃఖంతో మళ్లీ అడవిబాట పట్టారు.

ఊరుదాటితే ఉపాధి కరువేనా...

జన్నారం డివిజన్‌లోని మల్యాల, అల్లీనగర్, దొంగ పల్లి మూడు గ్రామాల్లోని మల్యాలలో 104 మంది నిర్వాసితులు కాగా, అల్లీనగర్‌లో 55మంది నిర్వాసితు లు, దొంగపల్లిలో 68 కుటుంబాలు ఉన్నట్టు అంచనా. అక్కడికి ఆదివాసీలకు జరిగిన పరిస్థితి వీరికి కూడ ఎదురవుతుందని ఊరు దాటితే ఉపాధి ఎక్కడ కరు వు అవుతుందోనని బయపడుతున్నారు.

అడవిని అభివృద్ధి పరచడమే లక్ష్యం..

ఎఫ్‌డీవో రామ్మోహన్..

బావితరాలకు అడవిలో ఉండే వన్య ప్రాణులు తప్పనిసరి. వాటిని కాపాడు కునేందుకు అన్ని వర్గాల వారు సహక రించాలి. అడవిలో వన్యప్రాణులు స్వేచ్ఛగా తిరగాలంటే అడవిలో ఉన్నవారు వాటికి సహకరించాలి. ముఖ్యంగా మల్యాల గ్రామాన్ని తరలించేం దుకు ఇప్పటికీ నివేదికలు పూర్తి చేస్తాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆదేశాను సారం పని చేస్తాం అందరి సహకారం తోనే ముందుకు వెళ్తాం...

బెడిసికొట్టిన మొదటిదశ తరలింపు...

నిర్మల్ జిల్లాలో గల కడెం మండలంలోని మైసంపేట, రాంపూర్ గ్రామాల వారిని గత సంవత్సరం ఏప్రిల్ 15న మొత్తం 142 మంది నిర్వాసితులను తరలించారు. ఇందులో 48 మందికి 15లక్షల పరిహారం ఎంచుకోగా 94 మంది ఇంటితో పాటు భూమి కేటాయించాలనే ప్యాకేజీలను ఎంచుకున్నారు. వీరికి పునరావాసం కల్పించినప్పటికీ దీనిని కేటాయించిన భూముల్లో సాగుకు అనువైన భూమి, పట్టాలు లేక మళ్లీ స్వగ్రామానికే చేరి గుడిసెలు వేసుకుంటున్నారు.

మాగ్రామాల నుంచి వెళ్లాలని లేదు..

అమృతబాయి, అల్లీనగర్



మాగ్రామం నుంచి వెళ్లాలని లేదు. తాతాల నాటి నుంచి అడవిలోనే పుట్టాం. అడవిలోనే జీవనం వెల్లదీసుకుంటున్నాం. బయటకు వెళితే కూడు, గూడు కరువవుతుంది. మమ్ములను అభివృద్ధి చేయాలనుకుంటే మా గ్రామాలనే అభివృద్ధి చేసి కనీస వసతులు కల్పించండి. కానీ ఇక్కడి నుంచి తరలించి మా బతుకులు ఆగం చేయకండి అని కోరుతున్నాం.

మండలంలోనే పునరావాసం కల్పించినా సరే...

ద్రౌపతిబాయి, అల్లీనగర్



మాగ్రామాలను వదిలి వెళ్లేది లేదు. అడవిని నమ్ముకొని జీవనం వెల్లదీస్తున్నాం. అడవికి దూరంగా బతుకలేం. తప్పని పరిస్థితి అయితే మేం కోరిన ప్రాంతంలోనే జన్నారం మండలంలోనే పునరావాసం కల్పిస్తే ఆలోచిస్తాం.

ఘనంగా బోనాల జాతర



నస్పూర్‌లోని ప్రశాంత్‌నగర్‌లో బోనాల ఊరేగింపు



పోచమ్మ బోనంతో పాత మంచిర్యాల సభ్యులు

నస్పూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణంలోని సీసీసీ కార్నర్, ప్రశాంత్‌నగర్‌లో కాలనీవాసులు ఆదివారం ఆషాఢ మాస బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో బోనాల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామ దేవత పోచమ్మ బోనాల జాతర నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మ తల్లి ఆలయం వరకు బోనాల ఊరేగింపు నిర్వహించి చల్లంగా చూడమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

నస్పూర్ పట్టణం ముక్కిడి పోచమ్మ బోనాల ఊరేగింపు ఆదివారం కన్నుల పండుగ సాగింది. గోదారికాలనీ, సీసీసీలో బోనాల ఊరేగింపు నిర్వహించారు. డబ్బు చప్పులు శివసత్తుల పూనకాలతో బోనాల ఊరేగింపు జరిగింది. అమ్మవారి ఆశీస్సులు ఎళ్లప్పుడు ప్రజలపై ఉండి ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. బీజేపీ నాయకులు వెరబెల్లి రఘునాథ్, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మంచిర్యాలక్రైం: పాత మంచిర్యాల 9వ వార్డులో ఘనంగా నల్ల పోచమ్మ బోనాలను నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూ ముల నరేశ్, మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి సునిత కిషన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హాజీపూర్: నాలుగు రోజులుగా మండలంలోని గుడిపేట ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్దగల పెద్దమ్మతల్లి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా బోనాల జాతర నిర్వహిస్తున్నారు. ఆఖరి రోజైన ఆదివారం పెద్దమ్మతల్లి గుడి ముందు పట్నాలు వేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చెన్నూరు : చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం స్థానికులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్‌ల ఆరాధ్యదైవమైన పెద్దమ్మ తల్లికి ప్రతియేటా ఆషాడమాసాన్ని పురస్కరించుకుని భక్తులు బోనాలను సమర్పిస్తారు. కాలనీ వాసులందరు పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.

నెన్నెల : మైలారంలో గిరిజనులు ఆదివారం బుర్రి పోచమ్మ పండుగను ఘణంగా జరుపుకున్నారు. డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ గ్రామ దేవతలను ఊరేగించారు. ఊర పోచమ్మ గుడి వద్ద పెరుమాళ్ల పూజలు నిర్వహించారు. చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మన్నెవార్, కోలవార్ సంఘం మండల కార్యదర్శి జంటి శ్రీనివాస్, కుల పెద్దలు అతిమల చిలుకయ్య, నాయిని నీలయ్య తదితరులు పాల్గొన్నారు. నెన్నెలలో గ్రామ దేవతలైన భీమదేవర, లక్ష్మీదేవర, పోతురాజులను ఊరేగించారు. డప్పుచప్పుళ్లతో ఇంటింటికి తిరిగుతూ బియ్యం, నూనే సేకరించారు. అనంతరం మారెమ్మ మఠంలో గిరిజన పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భూముల లెక్క తేలేదెప్పుడు..?

(5వ పేజీ తరువాయి)

అందజేస్తామని అప్పట్లో మీడియా సమక్షంలో తెలిపారు. మూడు నెలల అనంతరం హైద్రాబాద్‌కు చెందిన అదే అధికారుల బృందం తిరిగి రెండోసారి సర్వే జరిపినందున ఇప్పుడైనా భూ కబ్జా విషయం తేల్చుతారా అన్న సందేహాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

వెలుస్తున్న భవనాలు..

మరోవైపు వివాదాస్పద స్థలంలో రోజు రోజుకూ నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. ఓ వైపు అధికారుల బృందం సర్వే జరిపి, రిపోర్టు పెండింగులో ఉండగానే బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు జరుగు తుండటం గమనార్హం. మూడు నెలల క్రితం హైద్రాబాద్ బృందం సర్వే జరిపినప్పుడు నిర్మాణంలో ఉన్న భవనం ప్రస్తుతం అన్ని హంగులు పూర్తి చేసుకుంది. దీంతోపాటు సమీపంలో మరికొన్ని నిర్మాణాలు కూడా చేపడుతున్నారు. అసలు భూమి స్వభావం తేలకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టడం పట్ల ప్రజలు విస్మయం చెందుతున్నారు. ఇదిలా ఉండగా అధికారులు సర్వే జరపడంతో భూమి తమదని భావిస్తున్న పలువురు హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భూమి తమదేనని, అధికారులు చర్యలు తీసుకోకుండా అడ్డుకోవాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒకవేళ సదరు స్థలం ప్రభుత్వ భూమి అయితే అధికారులు ఎందుకు కౌంటర్ పిటిషన్ దాఖలు చేయడం లేదనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలమని కోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయడమో, లేదా ప్రైవేటు భూమిగా భావించి వదిలి వేయడమో చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

లక్షెట్టిపేట, జూన్ 29(ఆంధ్రజ్యోతి): ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని అసిస్టెంట్ సోషల్ వెల్ఫర్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గడిచిన 35 ఏళ్లు ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ పదవి విరమణ పొందుతున్న బోనగిరి సుక్కమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన రిటైర్డ్ డిప్యూటి డైరెక్టర్ రవీందర్‌రెడ్డితో కలిసి సుక్కమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. వసతిగృహ సంక్షేమ అధికారి రాజుతో పాటు వివిధ వసతి గృహాల ఉద్యోగులు, సిబ్బంది రాజగోపాల్, శ్రీనివాస్, కిశోర్, ప్రశాంత్, కుమార్, సునీత, రాణి, సద్గుణ, గోపాల్, జానీ పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత పెంపొందించడంలో మన్‌కీబాత్ కీలకపాత్ర

జైపూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : యువతలో దేశ భక్తి, సామాజిక బాధ్యత పెంపొందించడంలో మన్‌కీబాత్ కార్యక్రమం కీలకపాత్ర పోషిస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఇందారం గ్రామంలో కార్యకర్త గృహంలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ ప్రసంగం ప్రతి భారతీయుడి హృదయాన్ని హత్తుకుంటుందన్నారు. తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేగొండ శ్రీనివాస్ యాదవ్, పానుగంటి మధు, పల్ల రాజశేఖర్, మీనుగు రాజేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

కోటపల్లి : మండలంలోని పారుపెల్లి గ్రామంలో ఆదివారం బీజేపీ నాయకులు మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా కొనసాగిన మన్‌కీబాత్ కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయేరోజుల్లో బీజేపీదే విజయం అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షురాలు పెద్దింటి స్వప్నపున్నంచంద్, జిల్లా నాయకులు కోటరి వెంకటేష్, జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు పెద్దింటి లచ్చన్న, మాజీ సర్పంచు పున్నంచంద్ పాల్గొన్నారు.

భీమారం : మండలంలోని ఆరేపల్లి గ్రామంలోని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సెగ్గెం మల్లేష్ నివాసంలో ఆదివారం బీజేపీ నాయకులు ప్రధాని మోదీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. నాయకులు మాట్లాడుతూ ఈ సారి రాష్ట్రంలోనూ బీజేపీ అధికారం చేజిక్కించుకుంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్, మార్త కుమార్, శ్రీనివాస్, బాలయ్య పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా సత్యనారాయణ



మంచిర్యాలక్రైం, జూన్29 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షీ నట రాజన్, పార్లమెంట్ నియోజకవర్గానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు ముగ్గురు ప్రధాన కార్యదర్శు లను కలిపి ఒక పార్లమెంట్‌కు ఇన్‌చార్జిగా నియ మించారు. అందులో భాగంగా మంచిర్యాల పట్టణానికి చెందిన చిట్ల సత్యనారాయణను వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక కార్యకర్తకు డాక్టరేట్‌తో సన్మానం

కాసిపేట, జూన్29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవాపూర్‌కు చెందిన సామాజిక కార్యకర్త గొంది వెంకటరమణను ఆదివారం ఏసియా వేదిక్ ఇంటర్‌నేషనల్ కల్చర్ అండ్ రిసెర్చ్ స్ఫూర్తి అకాడమి వారు గౌరవ డాక్టరేట్ ఇచ్చి ఘనంగా సన్మానించారు. గొంది వెంకటరమణ దేవాపూర్‌లో గొందిరాయల్స్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, వైద్యంపై ఆదివాసీ గిరిజనులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని యువత చెడు వ్యసనాలకు బానిసకాకుండా ఉండేందుకు క్రీడా రంగంవైపు దృష్టి మళ్లించే విధంగా క్రీడపోటీలు నిర్వహించారు. యువతలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ప్రోత్స హించడంతో కొందరు యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రమణ చేసిన సామాజిక కార్యక్రమాలను గుర్తించిన ఆసియా వేదిక్ ఇంటర్‌నేషనల్ కల్చర్ అండ్ రిసెర్చ్ స్ఫూర్తి అకాడమివారు ఆదివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆవరణలో గౌరవ డాక్టరేట్ ఇచ్చి ఘనంగా సత్కరించారు. గౌరవ డాక్టరేట్ పొందిన వెంకటరమణను స్థానికులు అభినందించారు.

హాజీపూర్: హాజీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నా యకులు పున్కూరి శ్రీనివాస్‌రావుకు భారత ప్రభుత్వం ఆమోదితం గల ఆసియా వేదిక్ ఇంటర్‌నేషన్ కల్చర్ స్ఫూర్తి అకాడమి వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. శ్రీనివాసరావు నిరుపేద విద్యార్థులను చదువించడం, భూదానం ధర్మాలు, ఆర్గానిక్ వ్యవసాయంపై వారు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. శ్రీనివాస్‌రావుకు డాక్టరేట్ ప్రదానం చేయడంపై ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఆదివారం తన నివాసంలో శాలువాతో సన్మానించారు.



గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకుంటున్న గొంది వెంకటరమణ

గుట్టుగా గంజాయి దందా

- మహారాష్ట్ర నుంచి అక్రమ రవాణా
- పోలీసుల పటిష్ఠ నిఘా
- యథేచ్ఛగా విక్రయాలు
- ఏటా పెరుగుతున్న కేసులు



టాస్క్‌ఫోర్సు సిబ్బంది స్వాధీనం చేసుకున్న గంజాయి(ఫైల్)

జిల్లాలో మత్తు పదార్థాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. పోలీసు అధికారులు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసినా గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు.

కాగజ్‌నగర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మత్తు పదార్థాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. గంజాయి సరఫరా మహారాష్ట్ర కేంద్రంగా సాగుతోంది. కుమరం భీం జిల్లా ఆసిఫాబాద్, సిర్పూరు నియోజక వర్గాల్లో గ్రామీణ ప్రాంతాలకు కొంత మంది యథేచ్ఛగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గంజాయికి కొంత మంది యువత అలవాటు పడి బానిసలవుతున్నారు. కాని ఈ దందా చేసే వారు మాత్రం అనతి కాలంలోనే లక్షలు గడిస్తున్నారు. గంజాయి నియంత్రణకు అధికార యంత్రాంగం పలు రకాల సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా అడ్డుకట్ట పడడం లేదు. ఒకప్పుడు మారుమూల ప్రాంతాల్లో అంతర్‌పంటగా గంజాయి సాగు చేసే వారు. అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుని దీనికి అడ్డుకట్ట వేయగలిగారు. దీంతో స్మగ్లర్లు ఇతర ప్రాంతాల నుంచి రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు.

● వివిధ మార్గాల్లో తరలింపు..

మహారాష్ట్ర నుంచి రైళ్ల ద్వారా కాగజ్‌నగర్‌కు, రోడ్డు మార్గం గుండా ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో తరలిస్తున్నారు. పది గ్రాముల గంజాయి ప్యాకెట్‌కు రూ.600, గంజాయి నింపిన సిగరేట్‌కు రూ.150 వరకు ధరతో విక్రయిస్తున్నారు. గంజాయి విక్రయించే ప్రాంతాలపై ఇటు ఎక్సైజ్ అధికారులు, అటు పోలీసులు సంయుక్తంగా దాడులు చేస్తున్నారు. వీరితో పాటు టాస్క్‌ఫోర్సు టీం కూడా జల్లెడ పడుతోంది. ఎవరిని కూడా వదిలి పెట్టడం లేదు. గతంలో గంజాయి అమ్మకాలు చేసిన వారిపై కూడా నిఘా పెడుతున్నారు. కొంత మందిని తహసీల్దార్ ఎదుట కూడా బైండోవర్ చేస్తున్నారు. గంజాయి తీసుకోవడంతో ఊపిరితిత్తుల సమస్యలతో పాటు న్యూరో సమస్యలు అధికంగా వస్తున్నాయని వైద్యులు సూచిస్తున్నారు. గంజాయి నిత్యం తీసుకోవటంతో ఆందోళన, డిప్రెషన్, మనోవికారాలు, శ్రద్ధ, జాపకశక్తి తగ్గిపోవటం, గుండెవేగం పెరుగుతుండటంతో గుండెపోటుకు దారి తీసే సమస్యలు అధికంగా వస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. గంజాయి తీసుకోవటంతో తాత్కాలిక రిలీఫ్ వచ్చినా కూడా శారీరక ఆరోగ్య సమస్యలు అధికంగా వస్తాయని చెబుతున్నారు. జిల్లాలో 2022లో 22 కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా 8.5 కిలోల గంజాయిని పట్టుకున్నారు. 203 గంజాయి మొక్కలను ధ్వంసం చేశారు. 2023లో 32 కేసులు నమోదయ్యాయి. 2024లో 39 కేసులు నమోదు చేశారు. అలాగే 298.8 కిలోల గంజాయిని, 121 మొక్కలను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు.

ఇటీవల దాడుల్లో..

- కాగజ్‌నగర్ నజ్రూల్‌నగర్‌లో ఏప్రిల్ 12న ఐదు గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురిపై కూడా కేసు నమోదు చేశారు.
- వాంకిడి మండలం ఆర్లి గ్రామానికి చెందిన రాజును మే 18న పోలీసులు తనిఖీ రూ.6వేల విలువైన గంజాయి ప్యాకెట్లు పట్టుబడ్డాయి.
- బెజ్జూరు మండలం కుశ్నపల్లి సమీపంలో మే 24న గంజాయి తరలిస్తున్న వ్యక్తి పోలీసు పట్టుకొని కేసు నమోదు చేశారు.
- బెజ్జూరు మండలం సులుగుపల్లిలోమే 24న రూ.3.లక్షల విలువైన 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.
- ఆసిఫాబాద్ మండలం దాంపూర్‌లో జూన్ 13న అన్నాజీ అనే వ్యక్తి ఇంట్లో సోదాలు నిర్వహించగా గంజాయి మొక్కలు పెంచినట్లు గుర్తించారు. 295 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
- కాగజ్‌నగర్ రూరల్ పరిధిలోని చారిగాంలో ఎస్‌కె సమీర్ ఇంటి వద్ద జూన్ 25న తనిఖీ చేపట్టగా, రూ.3000 విలువగల గంజాయి లభ్యమైంది. రెబ్బెనకు చెందిన దుర్గం సిద్ధార్థ్, ఈసుగాంలోని మిధున్ మండల్, రాహుల్, అబ్బు, శేఖర్ అనే వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

గంజాయి నియంత్రణకు చర్యలు..

- రామానుజం, కాగజ్‌నగర్ డీఎస్పీ

జిల్లాలో గంజాయి నియత్రంణకు చర్యలు తీసుకుంటున్నాం. అనుమానిత ప్రాంతాల్లో దాడులు చేస్తూ పట్టుబడిన వారిపైకేసులు నమోదు చేస్తున్నాం. చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నాం. గంజాయి తీసుకోవడం వల్ల తలెత్తే అనార్థాలపై కళాశాలల్లో అవగాహన సదస్సులు పెడుతున్నాం. ప్రజలు ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే పోలీసు లకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటాం. యువత వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.

రోడ్డు నిర్మాణానికి కృషి



రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ముందు నుంచి గుండి ఫ్లైఓవర్ వరకు రోడ్డు నిర్మాణానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఈ రహదారి అధ్వానంగా మారడంతో కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆదివారం ఆమె అక్కడికి చేసుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డుకు శాశ్వత పనులు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. వర్షాకాలంలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మతులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే వెంట డీఎల్‌పీవో ఉమర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న ఉన్నారు.

కేంద్ర హోంమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే



అమిత్ షాకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి హైదరాబాద బేగంపేట్ ఎయిర్ పోర్టుకు ఆదివారం వచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వాంకిడి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల కలుసుకున్న వారంతా సామూహిక భోజనాలు చేశారు. అనంతరం ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు నాంపల్లి శంకర్, శ్రీనివాస్, సాయన్న, రాములు, శంకర్, ధర్మబాయి, లక్ష్మణ్‌ను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఆనాడు చదువుకున్న విద్యార్థుల సమాచారం సేకరించి అందరిని ఈ ఆత్మీయ సమ్మేళనానికి వచ్చేలా కృషి చేసిన విద్యార్థులు గోడిసెల కార్తీక్, దుర్గం దినకర్, రాజ్‌కుమార్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

బెల్టుషాపులను మూసివేయించాలి



బెల్టుషాపుల వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

కాగజ్‌నగర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ చింతగూడలో నిర్వహిస్తున్న బెల్టుషాపులను పూర్తిగా మూసివేయించాలని ఆదివారం మహిళలు ఆందోళన చేపట్టారు. రెండు రోజుల క్రితం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళలు ఆందోళన చేయగా, ఒక్క రోజు మాత్రమే బెల్టుషాపులు మూసి ఉంచారు. ఆదివారం మళ్లీ చింతగూడలో తెరువడంతో మహిళలంతా అక్కడికి చేసుకుని ఆందోళన చేపట్టారు. బెల్టు షాపులో ఉన్న మద్యం బాటిళ్లను బయటికి తీసుకొచ్చి కిందపడేశారు. మహిళల పోరాటం చేస్తున్న సమయంలోకూడా పలు బెల్టు షాపుల్లో గుడుంబా లభ్యం కావడం విశేషం. మహిళలు పోరాటం చేస్తున్న విషయం తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని చర్యలు తీసుకుంటామని చెప్పాడంతో శాంతించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): చిర్రకుంట ఫీడర్‌లోని మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ ఉర్మిల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో చిలాటిగూడ, చిర్రకుంట, పాడిబండ, తుంపల్లి, కోసార, మాలన్‌గొంది గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరిచాలని ఏఈ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెంచికలపేట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఐదు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని ఆగర్‌గూడ గ్రామానికి చెందిన తుమ్మిడే రాజశేఖర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తరఫున లక్ష రూపాయల ఆర్థిక సహాయం మాజీ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వంశీ ఆదివారం అందజేశారు. మండలానికి చెందిన కోనేరు అభిమానులు, యువకులు రూ.2,75,000లను రాజశేఖర్ తల్లికి అందజేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బాధిత కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకుడు శ్యాంరావు లక్ష రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, సంజీవ్, వెంకటి, ఖైరాత్, సాజీద్, సుధాకర్, సంతోష్, మహేష్, చలం, శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

బెజ్జూరు, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం కుకుడ గ్రామానికి చెందిన జుమ్మిడే సుభాష్ ఆదివారం ద్విచక్ర వాహనంపై నుంచి పడడంతో గాయాలయ్యాయి. సుభాష్ అత్తగారి గ్రామమైన బోగడగూడకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సబ్ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్ పట్టణానికి తరలించారు.

మురుగునీటితో ఇబ్బందులు



పైకాజీనగర్‌లో ఇళ్ల ముందు నిలిచిన మురుగు నీరు

ఆసిఫాబాద్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని పైకాజీనగర్‌లో ఇళ్ల ముందు నిలిచిన వరద, మురుగు నీటితో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ డిపో నుంచి నీరు బయటకు రావడం ఆ నీరు వెళ్లి పోవడానికి డ్రైనేజీ లేక పోవడంతో ఇళ్ల ముందు నిలిచపోయి ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. నీరు పోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కాలనీవాసులు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

బురద రోడ్డుపై గ్రామస్థుల నిరసన



బురదరోడ్డుపై నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

చింతలమానేపల్లి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): వర్షాల కారణంగా మండలంలోని కోయపల్లి, గూడె, చిత్తామ, కేతిని, కర్జెల్లి వరకు రోడ్డు పూర్తిగా బురదమయంగా మారిందని, అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు గ్రామస్థులు ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చినుకు పడితే చాలు బురదతో మండల కేంద్రానికి వెళ్లాలంటే గంటన్నర సమయం పడుతుందని చెప్పారు. ఈ బురద, గుంతల రోడ్డు వల్ల ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు చదువుకోవడానికి వెళ్లాలన్నా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలన్నా చాలా ఇబ్బందికి గురవుతున్నామని వాపోయారు. ఈ విషయంపై మండల, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చొరవ తీసుకొని వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాఘవరెడ్డి, పోశన్న, శంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడిలో మహిళకు గాయాలు

దహెగాం, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): బోట్లకుంట గ్రామానికి చెందిన ఆశక్క ఆదివారం కుక్క దాడి చేయడంతో గాయపడింది. స్థానికులు ఆమెను దహెగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆసుపత్రి లో సిబ్బంది లేక పోవడంతో ఫోన్ ద్వారా వైద్యాధికారికి సమాచారం అందించారు. పంబాపూర్ ఏఎన్ఎం శాంత మహిళకు చికిత్స అందించారు. గంటల తరబడి వేచి చూసినా స్పందించడం లేదని మహిళ కుటుంబ సభ్యులు వాపోయారు.

గురు పూర్ణిమ ఘనంగా నిర్వహించాలి

జైనూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): గురు పూర్ణిమను ఘనంగా నిర్వహించాలని పూలజీ బాబా సిద్దేశ్వర్ సంస్థాన్ అధ్యక్షుడు కేశవ్ ఇంగిలే అన్నారు. మండలంలోని పట్నాపూర్ శ్రీ పరమహంస సద్గురు పూలజీ బాబా సిద్దేశ్వర్ సంస్థాన్‌లో ఆదివారం సిద్దేశ్వర్ సంస్థాన్ పీఠం సభ్యుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థాన్ అధ్యక్షుడు కేశవ్ ఇంగిలే, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్ కుమార్ మాట్లాడారు. సంస్థాన్‌లో ఏటా గురు పూర్ణిమ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు, కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ గంగారాం గ్రామ పటేల్ ఖండరె బాలజీ, గంగాధర్, రంగారావు, ముఖడె విష్ణు, భగవంత్‌రావు, దాదారావు, డుక్రే సుబాష్ తదితరులు పాల్గొన్నారు.

'యూరియా అక్రమ రవాణాపై విచారణ చేపట్టాలి'

వాంకిడి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం రాత్రి అక్రమంగా యూరియా తరలించిన విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ డిమాండ్ చేశారు. స్థానికంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం రాత్రి మండలంలోని ఖమన గ్రామంలోని హాక్ సెంటర్‌కి వచ్చిన యూరియాను ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించారని చెప్పారు. వారి సొంత వాహనాల్లో తరలిస్తుండగా బీజేవైఎం నాయకులు అడ్డుకున్నారని తెలిపారు. మండల కేంద్రంలోని వైష్ణవి ట్రేడర్స్ గోదాం ముందు ఒక ఐచర్ వాహనంలో 107 యూరియా బస్తాలు ఉండడంతో ఈ బస్తాలు ఎక్కడి నుంచి వచ్చాయని డ్రైవర్‌ను ప్రశ్నించామని అన్నారు. దీంతో డ్రైవర్ ఐచర్ వ్యాన్‌ను వదిలి పారిపోయాడని తెలిపారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ, రెవెన్యూశాఖ అధికారులతో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎవరూ స్పందించలేదని ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి రైతులకు సరిపడా యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటం



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు

కాగజ్‌నగర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు అన్నారు. స్థానికంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. ఇందుకు నిరసన వచ్చే జూలై 9న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సమ్మెకు ప్రతి ఒక్కరూ సహకరించానలి కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు త్రివేణి, టీఎస్‌యూటీఫ్ నాయకులు రాజ్‌కమలాకర్ రెడ్డి, కన్వీనర్ ముంజం ఆనంద్‌కుమార్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

అరచేతిలో అందం..ఆరోగ్యం

- ఆషాఢంలో అతివల గోరింటాకు సందడి



వాంకిడి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు అతివలకు గోరింటాకు గుర్తుకువస్తుంది. ఆషాడం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరాలంటూ పెద్దలు చెబుతారు. అతివలకు ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మికాన్ని పెంపొందించే గోరింటాకు సందడి ప్రారంభమైంది. ఆషాడంలో గోరింటాకు పెట్టుకోవడం సౌభాగ్యానికి, శ్రేయస్సుకు సంకేతంగా భావిస్తారు. గోరింటాకు మహిళల చేతులు, కాళ్లకు కొత్త అందాన్నిస్తుంది. గోరింటాకు శుభానికి చిహ్నంగా భావిస్తారు.

ఎందుకు పెట్టుకుంటారంటే..

ఆషాఢ మాసంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. వాతావరణం చల్లబడిపోతుంది. ఆ సమయంలో మన శరీరంలోని వేడి.. బయట వాతావరణానికి విరుద్ధంగా తయారవు తుంది. దీంతో అనారోగ్య సమస్యలు వస్తాయి. అయితే గోరింటాకుకు శరీరంలో వేడిని తగ్గించే శక్తి ఉంటుంది. అంతేకాకుండా గోరింటాకు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అందుకే ఆషాడంలో గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలతో పాటు డాక్టర్లు కూడా చెప్తుంటారు.

శుభకార్యాల సమయంలోనూ..

గోరింటాకును శుభకార్యాలు, పండుగలప్పుడు పెటుకోవడం అనవాయితి. కొన్ని సంప్రదాయాల ప్రకారం గోరింటాకు గర్భాశయ దోషాలను తొలగిస్తుందని స్త్రీ ఆరోగ్యాన్ని కాపాడుతుందని నమ్ముతారు. ఆయుర్వేదంలో గోరింటాకు వేర్లు, బెరడు, ఆకులు, పూలు, విత్తనాలు అన్ని ఔషధ గునాలు కలిగి ఉన్నాయని చెబుతారు. గోరింటాకు పెట్టుకోవడం స్త్రీలకు సౌభాగ్యానికి చిహ్నంగా భావిస్తారు. గోరింటాకు పెట్టు కోవడం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి. చర్మ వ్యాధుల నుంచి రక్షణ ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని చెబుతారు.

గౌరీదేవిని పూజించిన అనంతరం..

ఆషాడంలో మహిళలను ఇంటికి ఆహ్వానించి గౌరీదేవి ప్రతిమకు పూజలు చేసి గోరింటాకు పెడుతాం. కొత్త పెళ్లి కూతుళ్లు తమ పుట్టింటికి చేరుకోవడం అనవాయితీ. ఆ సమయంలో తమ చేతులకు పండించుకునే గోరింట, వారికి తమ సౌభాగ్యాన్ని గుర్తుచేస్తుంది. పుట్టింట ఉన్నా మనస్సు, మెట్టినింట ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తుంది.

- భాగ్య, వాంకిడి

ఆయుర్వేద గుణాలు ఉంటాయి..

ఆయుర్వేదం ప్రకారం గోరింట ఆకులేకాదు. పూలు, వేళ్ల, బెరడు, విత్తనాలు అన్ని ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. గోరింట పొడిని మందుగా తీసుకోవడం, గోరింటతో కాచిన నూనెని వాడడం మన పెద్దల వైద్యంలో ఉన్నదే. కేవలం ఆషాడంలోనే కాదు.. శుభకార్యాల సందర్భాల్లోను గోరింటాకు పెట్టకోవడం మంచిది.

- వాణి, ఆయుర్వేద విశ్రాంత వైద్యాధికారి